




Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక








గురువారం 14-05-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 333 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్


## ఇక నుండి ప్రతీ ఆదివారం పెట్రోల్ బంకులు బంద్!




**న్యూస్ డెస్క్, 13 మే ఇది కద నిజం:** దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. మే 14 నుంచి దేశంలోని ఎనిమిది ప్రధాన రాష్ట్రాల్లో ప్రతి ఆదివారం పెట్రోల్ బంకులను మూసివేసేలా నిబంధనలు అమలు చేయనున్నట్లు సమాచారం. ఇంధన పొదుపు విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఆదర్శంగా నిలుస్తున్నారు.

# నీటి ప్రాజెక్టులపై

## కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు




న్యూస్ డెస్క్, 13 మే ఇది కద నిజం: నీటి ప్రాజెక్టుల అంశాన్ని అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి వాటిని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆంధ్రప్రదేశ్ గోదావరి, కృష్ణా నదులపై ఒక్కో ప్రాజెక్టులకు మూడు విధానాలు అమలు చేస్తున్నారని అందులో ఒకటి విఫలమైతే మరొకటి ఆచరణలోకి తీసుకువస్తున్నారని గుర్తు చేశారు. ఏపీ చేస్తున్న ప్రత్యామ్నాయాలు సరే మనం ఎందుకు ఆ రకంగా చేయలేకపోతున్నామని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టుల కోసం లక్ష 80 వేల కోట్లు ఖర్చు చేశారు.

## దేశానికి భారీ షాక్ తప్పదు

# ముందే సిద్ధమవ్వండి

### ఉదయ్ కొటక్ సంచలన హెచ్చరిక




# పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు

## అమరావతి అభివృద్ధికి ముందుకు రావాలి




**న్యూస్ డెస్క్, 13 మే ఇది కద నిజం:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా ఎదగాలంటే పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అమరావతిలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన సీఎం చంద్రబాబు, తాను ముఖ్యమంత్రి అయిన సమయంలో హైదరాబాద్‌లో పెద్దగా ఆసుపత్రులు లేకపోయాయని గుర్తు చేశారు. అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి కోడెల శివప్రసాద్ రావు ను గల్ఫ్ దేశాలకు పంపించి అక్కడి హాస్పిటాలిటీ వ్యవస్థను అధ్యయనం చేయించామని తెలిపారు. ఆ సమయంలో తీసుకొచ్చిన సంస్కరణల వల్లే హైదరాబాద్ దేశానికి మెడికల్ హబ్‌గా మారిందన్నారు.

# ఇంటర్ బోర్డు విలీనం గందరగోళం

## విద్యాశాఖలో కీలక అధికారి తీరు వివాదం

**న్యూస్ డెస్క్, 13 మే ఇది కద నిజం:** విద్యాశాఖలో ఓ కీలక అధికారి తీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సదరు అధికారి అలసత్వం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఫిర్యాదులు వస్తున్నాయి. ముఖ్యమైన అంశాల విషయంలో చాలా తేలికగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల పరువు పోయే పరిస్థితులు వస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. తాజాగా ఇంటర్ బోర్డు విలీనం విషయంలో ఆ ఆఫీసర్ నిర్లక్ష్యం వల్లే గందరగోళ పరిస్థితులు ఏర్పడినట్లు తెలుస్తోంది. చివరికు సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని ఆ సమస్యను పరిష్కరించారని గుసగుసలు వినిపించాయి.

చివరివరకూ నాన్చుడు ధోరణి

జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా రాష్ట్రంలో విద్యాబోధన జరగాలంటూ సీఎం రేవంత్ బలంగా విశ్వసిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా సందర్భం వచ్చిన ప్రతిసారీ ఎస్ఎస్‌సీ, ఇంటర్ బోర్డులను ఒకే గొడుగు కిందకు తీసుకొస్తే ఎలా ఉంటుందో పరిశీలన చేయాలంటూ అధికారులను అలర్ట్ చేస్తున్నారు. ఆ సమయానికి సరేనంటూ తలూపిన విద్యాశాఖ అధికారులు ఆ విషయాన్ని పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. ఈ ఏడాది విద్యా కమిషన్ తన తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పించే సమయంలో సైతం 2 బోర్డులను విలీనం చేసే అంశం ఏమైందంటూ సీఎం గుర్తు చేసినట్లు తెలిసింది.




# భూ భారతి పోర్టల్‌కు శ్రీకారం

## ఐదు మండలాల్లో పైలెట్ ప్రారంభం



- రైతులకు డిజిటల్ సేవలు
- ఆధార్‌తోనే లాగిన్ సౌకర్యం
- భూ లావాదేవీలు పూర్తి ఆన్‌లైన్
- అప్పీల్ వ్యవస్థకు కొత్త మాడ్యూల్
- భూమి వివరాలు ఒక్క క్లిక్‌లో
- రిజిస్ట్రేషన్‌కు స్లాట్ బుకింగ్
- సర్వే మ్యాప్స్‌కు ఆన్‌లైన్ దరఖాస్తు
- రెవెన్యూ సేవలు ఇక డిజిటల్
- ల్యాండ్ రికార్డ్స్ ట్రాకింగ్ సౌకర్యం
- కలెక్టర్ల పర్యవేక్షణలో అమలు
- టెక్నికల్ టెస్టింగ్ కొనసాగింపు
- రైతులకు సిటిజన్ ఫ్రెండ్లీ పోర్టల్
- భూముల పారదర్శకతపై చర్చ

**న్యూస్ డెస్క్, 13 మే ఇది కద నిజం:** భూ భారతి కొత్త పోర్టల్ సిద్ధమైంది. ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా తీర్చిదిద్దిన పోర్టల్ సిటిజన్ ఫ్రెండ్లీ గా ఉంది. సమాచారం, ఫిర్యాదులు, లావాదేవీలకు అవకాశమిస్తున్నారు. ప్రస్తుతం నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నారు. భూ భారతి చట్టంలో పొందుపరిచిన అప్పీల్ వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చేందుకు కొత్త పోర్టల్ లో మాడ్యూల్స్ ను ఏర్పాటు చేశారు. జీపీవో, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, డిప్యూటీ తహశీల్దార్, తహశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్లు ఏం రిపోర్ట్ ఇచ్చారో కూడా దరఖాస్తుదారుడికి తెలిసేలా చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు అంతా డిజిటల్ మోడ్ లోనే ఉంటుంది. భూ భారతి వెబ్ సైట్ bhubharati.telangana.gov.in ఓపెన్ చేయగానే గతంలో లాగిన్ ఆప్షన్ ఎడమ వైపు ఉండేది.

ఇప్పుడు దాని పక్కనే పైలట్ అని కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేయగానే రైతు ఆధార్ నెంబర్ ద్వారా లాగిన్ కావడానికి అవకాశం కల్పించారు. ఆధార్ నెంబర్ ఎంటర్ చేసి, క్యాప్చా ఎంటర్ చేయాలి. ఆ తర్వాత సెండ్ ఓటీపీ కొట్టగానే మొబైల్ కి నెంబర్ వస్తుంది. అంటే ఆధార్ నంబర్ కి ఏ మొబైల్ నెంబర్ ఇచ్చారో దాని ద్వారానే లాగిన్ కావడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఐదు మాడ్యూల్స్ ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ భూ భారతి ఆప్షన్లు కేవలం పైలెట్ మండలాలకు మాత్రం పరిమితం. ఆ మండలాలకు చెందిన రైతుల ఆధార్ నంబర్ ద్వారా మాత్రమే లాగిన్ అయ్యే అవకాశం ఉంది. మిగతాది 2 లో..

# ఇంధన ఆదా దిశగా ప్రధాని అడుగులు

### సొంత కాన్వాయ్‌పై సంచలన నిర్ణయం




# హిందూ మతం

## ఒక జీవన విధానం

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



## ఇంధన ఆదా దిశగా ప్రధాని అడుగులు
## సొంత కాన్వాయ్‌పై సంచలన నిర్ణయం

న్యూస్ డెస్క్, 13 మే ఇది కద నిజం: అంతర్జాతీయ పరిణామాలతో నెలకొన్న పరిస్థితుల పై ప్రధాని మోడీ హైదరాబాద్ వేదికగా భారత ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దేశంలో ఇంధన పొదుపు ను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. తన భద్రతా కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను 50 శాతానికి తగ్గించాలని ఆయన ఎస్పీజీ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ఏర్పడిన ఆర్థిక ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని, ప్రజలు ఇంధన వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రధాని ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆచరణలో తాను కూడా ముందుండాలనే ఉద్దేశంతో ప్రధాని ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

ఈ కొత్త నిర్ణయం ప్రకారం, కాన్వాయ్‌లో వాహనాల సంఖ్య తగ్గించడమే కాకుండా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని కూడా పెంచాలని ప్రధాని సూచించారు. అయితే, దీని కోసం అదనపు ఖర్చు చేయకుండా ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులనే సమర్థవంతంగా వినియోగించుకోవాలని స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. ప్రధాని భద్రతకు సంబంధించిన 'బ్లూ బుక్' ప్రోటోకాల్స్‌కు ఎక్కడా ఆటంకం కలగకుండానే ఎస్పీజీ ఈ మార్పులను చేపడుతోందని, ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉన్నతాధికారులకు కూడా పొదుపు దిశగా ఒక బలమైన సంకేతాన్ని పంపినట్లయిందని విశ్లేషకులు చెబుతున్నారు.

## హిందూ మతం ఒక జీవన విధానం
## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూస్ డెస్క్, 13 మే ఇది కద నిజం: సుప్రీంకోర్టులోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కేరళలోని శబరిమల ఆలయం లోకి మహిళల ప్రవేశం.. కేసు విచారణలో కీలక వ్యాఖ్యలు చేసింది. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ఈ ధర్మాసనం, కేరళలోని శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశంపై గతంలో వచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్లను, మత స్వేచ్ఛకు సంబంధించిన కీలక అంశాలను విచారిస్తున్న సందర్భంగా.. హిందూ మతం అనేది ఒక మతం మాత్రమే కాదు.. అది ఒక విశిష్టమైన జీవన విధానమని అత్యున్నత న్యాయస్థానం అభివర్ణించింది.

ఒక వ్యక్తి హిందువుగా కొనసాగడానికి తప్పనిసరిగా ఆలయానికి వెళ్లాలని, నిర్దిష్ట క్రతువులను నిర్వహించాలనే నిబంధన ఏదీ లేదని కోర్టు స్పష్టం చేసింది. తమ భక్తిని నిరూపించుకోవడానికి ఆలయ సందర్శనలు అవసరం లేదని, ఇంట్లో ఒక దీపం వెలిగించినా అది వారి నమ్మకాన్ని చాటడానికి సరిపోతుందని న్యాయస్థానం పేర్కొంది. ఆచార వ్యవహారాల కంటే అంతర్గత విశ్వాసానికే ప్రాముఖ్యత ఉందని చెబుతూ, హిందూ ధర్మంలో ఉన్న సరళతను, వైవిధ్యాన్ని ఈ సందర్భంగా సుప్రీం కోర్టు నొక్కి చెప్పింది.

## దేశానికి భారీ షాక్ తప్పదు.. ముందే సిద్ధమవ్వండి
## : ఉదయ్ కొటక్ సంచలన హెచ్చరిక

న్యూస్ డెస్క్, 13 మే ఇది కద నిజం: ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ అస్థిరతలు, ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో చెలరేగుతున్న యుద్ధం కారణంగా భారతదేశానికి త్వరలోనే భారీ 'ఆర్థిక షాక్' తగలనుందని ప్రముఖ బ్యాంకర్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు ఉదయ్ కొటక్ సంచలన హెచ్చరికలు చేశారు. రాబోయే గడ్డు పరిస్థితికి దేశం, ప్రజలు ముందుగానే సన్నద్ధం కావాలని ఆయన సూచించారు. న్యూఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఊహించని దానికంటే తీవ్రంగా ముప్పు!

గత రెండు నెలలుగా మిడిల్ ఈస్ట్‌లో జరుగుతున్న యుద్ధం ప్రభావం ఇంకా పూర్తిగా భారత్‌పై పడలేదని, కానీ రాబోయే రోజుల్లో ఆ ప్రభావం వస్తుందని, అది కూడా భారీ స్థాయిలో ఉండబోతోందని కొటక్ హెచ్చరించారు. ముఖ్యంగా అంతర్జాతీయ ఇంధన ధరల పెరుగుదల భారం సామాన్యుల నుంచి వ్యాపారుల వరకు అందరినీ కుదిపేయనుందని ఆందోళన వ్యక్తం చేశారు. 'మిడిల్ ఈస్ట్ సమస్య మనం అనుకుంటున్న దానికంటే చాలా పెద్దది, అత్యంత సంక్లిష్టమైనది. ఆర్థిక షాక్ రాబోతోంది. రేపు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. కాబట్టి ఆ విపత్కర పరిస్థితులు రాకముందే మనం మానసికంగా, ఆర్థికంగా సిద్ధంగా ఉండాలి. ఆ కష్టకాలం రాకూడదని కోరుకుందాం.. కానీ వస్తే ఎదుర్కోవడానికి మాత్రం అత్యంత దారుణమైన పరిస్థితులకైనా సన్నద్ధమై ఉండాలి' అని ఆయన స్పష్టం చేశారు.

ప్రధాని మోడీకి మద్దతు.. స్థోమతకు మించి ఖర్చులొద్దు

అనవసర ఖర్చులు తగ్గించుకోవాలంటూ ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను ఉదయ్ కొటక్ సమర్థించారు. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలన్న వ్యూహాత్మక ఆలోచనతోనే ప్రధాని ఆ వ్యాఖ్యలు చేశారని వివరించారు. దేశ బ్యాలెన్స్ షీట్, లాభనష్టాల ఖాతాను దృష్టిలో ఉంచుకుని అనవసర వినియోగాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత ప్రపంచ పరిణామాలు పూర్తిగా మారిపోయాయని ఆయన విశ్లేషించారు. గతంలో ఉన్న పరస్పర సహకార వాతావరణం పోయి, ప్రతి దేశం తమ స్వార్థం తాము చూసుకునే (రక్షణవాదం) పరిస్థితి వచ్చిందన్నారు. ప్రస్తుత ప్రపంచం 'ఎవరికి వారే యమునా తీరే' అన్నట్లుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఇక నుండి ప్రతీ ఆదివారం పెట్రోల్ బంకులు బంద్!



న్యూస్ డెస్క్, 13 మే ఇది కద నిజం: దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. మే 14 నుంచి దేశంలోని ఎనిమిది ప్రధాన రాష్ట్రాల్లో ప్రతి ఆదివారం పెట్రోల్ బంకులను మూసివేసేలా నిబంధనలు అమలు చేయనున్నట్లు సమాచారం. ఇంధన పొదుపు విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటికే ఇంధన కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రధాని తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను తగ్గించుకున్నారు. అనవసరపు ఇంధన వృధాను అరికట్టేందుకు ఆయన తన పర్యటనల్లో పొదుపు చర్యలు ప్రారంభించారు. ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

పర్యావరణ హితం..

కర్బన ఉద్గారాలను తగ్గించి, పర్యావరణాన్ని కాపాడేందుకు ఆదివారం సెలవు ప్రకటించాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. తొలి దశలో భాగంగా ఎంపిక చేసిన 8 రాష్ట్రాల్లో ఈ నిబంధనలు అమలు కానున్నాయి. ప్రధాని మోడీ బాటలోనే సామాన్య ప్రజలు కూడా అనవసరంగా వాహనాలు వాడకుండా ఇంధనాన్ని పొదుపు చేయాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. అయితే, ఆదివారం బంకులు బంద్ అని సోషల్ మీడియాలో వార్తలు జోరుగా ప్రచారమవుతున్నప్పటికీ, దీనిపై కేంద్ర పెట్రోలియం శాఖ నుండి గానీ, చమురు సంస్థల నుండి గానీ ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. కాబట్టి వాహనదారులు తమ ప్రాంతంలోని బంకుల వద్ద సమాచారాన్ని సరిచూసుకోవాలని సూచించడమైనది.

## భూ భారతి పోర్టల్‌కు శ్రీకారం..ఐదు మండలాల్లో పైలెట్ ప్రారంభం



న్యూస్ డెస్క్, 13 మే ఇది కద నిజం: భూ భారతి కొత్త పోర్టల్ సిద్ధమైంది. ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా తీర్చిదిద్దిన పోర్టల్ సిటిజన్ ఫ్రెండ్లీ గా ఉంది. సమాచారం, ఫిర్యాదులు, లావాదేవీలకు అవకాశమిస్తున్నారు. ప్రస్తుతం నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నారు. భూ భారతి చట్టంలో పొందుపరిచిన అప్పీల్ వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చేందుకు కొత్త పోర్టల్ లో మాడ్యూల్స్ ను ఏర్పాటు చేశారు. జీపీవో, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, డిప్యూటీ తహశీల్దార్, తహశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్లు ఏం రిపోర్ట్ ఇచ్చారో కూడా దరఖాస్తుదారుడికి తెలిసేలా చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు అంతా డిజిటల్ మోడ్ లోనే ఉంటుంది. భూ భారతి వెబ్ సైట్ bhubharati.telangana.gov.in ఓపెన్ చేయగానే గతంలో లాగిన్ ఆప్షన్ ఎడమ వైపు ఉండేది.

ఇప్పుడు దాని పక్కనే పైలెట్ అని కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేయగానే రైతు ఆధార్ నెంబర్ ద్వారా లాగిన్ కావడానికి అవకాశం కల్పించారు. ఆధార్ నెంబర్ ఎంటర్ చేసి, క్యాప్చా ఎంటర్ చేయాలి. ఆ తర్వాత సెండ్ ఓటీపీ కొట్టగానే మొబైల్ కి నెంబర్ వస్తుంది. అంటే ఆధార్ నంబర్ కి ఏ మొబైల్ నెంబర్ ఇచ్చారో దాని ద్వారానే లాగిన్ కావడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఐదు మాడ్యూల్స్ ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ భూ భారతి ఆప్షన్లు కేవలం పైలెట్ మండలాలకు మాత్రం పరిమితం. ఆ మండలాలకు చెందిన రైతుల ఆధార్ నంబర్ ద్వారా మాత్రమే లాగిన్ అయ్యే అవకాశం ఉంది.

ఇంటిగ్రేటెడ్ భూ భారతి ఆప్షన్లు

ఇన్ఫర్మేషన్ సర్వీసెస్: ఆర్వోఆర్ -1బీ, అప్లికేషన్ స్టేటస్, యజమానుల హిస్టరీ, పీవోబీ స్టేటస్ వంటివి చూసుకోవచ్చు.

రిజిస్ట్రేషన్ సర్వీసెస్: ఆధార్ అథెంటికేషన్ భూ యజమానులు మాత్రమే రిజిస్ట్రేషన్ బుకింగ్ స్లాట్స్ ను పొందగలరు. అనధికారిక ట్రాన్సాక్షన్స్ కు అవకాశం కల్పించొద్దన్న ఉద్దేశ్యంతోనే కేవలం భూ యజమానులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు.

సర్వే మ్యాప్ సర్వీసెస్(ఎల్పీఎం): ఎవరైనా సర్వే వివరాలు, ల్యాండ్ పార్సిల్ మ్యాప్స్, సర్వే నంబర్ బౌండరీస్, విస్తీర్ణం, జియో రెఫరెన్స్ లొకేషన్ వంటివి ఉంటాయి. ఐతే ఇవి భూ భారతిలో లేవు. ఎవరైనా వారి సొంత భూమికి సర్వే మ్యాప్ సర్వీసెస్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దాని ద్వారా జియో కో ఆర్డినేట్స్ తో కూడిన మ్యాప్స్ పొందే వీలుంది.

రెవెన్యూ సర్వీసెస్: ఇది భూ భారతిలో వివిధ సమస్యల కోసం దరఖాస్తు చేసుకునే మాడ్యూల్స్ అన్నింటినీ కలిపి చేశారు. ల్యాండ్ రికార్డుల కరెక్షన్, యజమానుల వివరాల తప్పొప్పులు, విస్తీర్ణం మిస్సింగ్, సర్వే నంబర్ మిస్సింగ్, ఆధార్ లింకేజీ వంటి వాటికి ఈ మాడ్యూల్ ని వినియోగించుకోవాలి.

అప్పీల్ సర్వీసెస్: భూ భారతిలో అప్పీల్ వ్యవస్థ లేదు. ఇంటిగ్రేటెడ్ భూభారతి ద్వారా అప్పీల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఎవరైనా అప్పీల్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ల్యాండ్ రికార్డులు, అప్లికేషన్లను ట్రాకింగ్ చేసే సదుపాయాన్ని కల్పించారు.

కొనసాగుతున్న పైలెట్ ప్రాజెక్ట్

ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను ఎంపిక చేసిన ఐదు మండలాలకే పరిమితం. ప్రస్తుతం దీన్ని కొనసాగిస్తున్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి? టెక్నికల్ ఇష్యూస్, అప్లికేషన్స్, అప్ లోడ్స్, పరిష్కారంలో ఫలితాలను బట్టి తిరిగి చేర్పులు, మార్పులు చేపట్టనున్నారు. కలెక్టర్ల పర్యవేక్షణలో ఐదు మండలాల్లో అమలు ప్రక్రియ జరుగుతుంది. ఆ తర్వాత జిల్లాకో మండలాన్ని ఎంపిక చేసి అమలు చేయనున్నారు. ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ భూ భారతిలో రైతు ఆధార్ నెంబర్ ద్వారా మాత్రమే ఎంట్రీ కావాలి. ఇతరులు భూముల వివరాలు చూసే సదుపాయం లేదు. ఐతే రానున్న రోజుల్లో ఇదిలాగే కొనసాగిస్తారా? లేదంటే ఎవరైనా అందరి భూముల వివరాలను చూసేలా అవకాశం కల్పిస్తారా? అన్న విషయం ప్రశ్నార్థకంగా ఉంది. భూముల డేటా పారదర్శకంగా ఉండాలంటే ఎవరైనా, ఎవరి భూముల వివరాలనైనా చూసేలా ఉండాలి. ధరణి, భూ భారతిలో అన్ని భూముల వివరాలు చూడడానికి వీలుంది.

## ఇంటర్ బోర్డు విలీనం గందరగోళం..
## విద్యాశాఖలో కీలక అధికారి తీరు వివాదం

మొదటి పేజీ తరువాయి

అదే పనిలో ఉన్నామంటూ ఆ క్షణానికి చెప్పిన అధికారులు ఆ తర్వాత మాత్రం ఆ విషయాన్ని పక్కన పెట్టేశారని ఆరోపణలు ఉన్నాయి. సీఎం ఆదేశాల మేరకు అధికారులు బోర్డుల విలీనానికి కావాల్సిన ప్రక్రియ ప్రారంభించారేమోనని ఉద్దేశంతో 2026-27 అకడమిక్ ఇయర్ కోసం జారీ చేసిన అడ్మిషన్ షెడ్యూల్‌ను వాయిదా వేశారు. అసలు అలాంటి ప్రక్రియ ఏం జరగలేదని తెలుసుకుని ఈ ఏడాది యథావిధిగా ఇంటర్ అడ్మిషన్లను షెడ్యూల్‌ను ప్రారంభించారు.

ఫ్రీడమ్ ఇస్తే ఇరకాటంలోకి నెట్టిన అధికారి..

విద్యాశాఖలో కీలక హోదాలో పనిచేస్తోన్న ఓ ఆఫీసర్‌కు సీఎం రేవంత్ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. సదరు అధికారి తీసుకున్న నిర్ణయాలు పక్కాగా ఉంటాయనే ధీమాతో తన సంతకం కోసం వచ్చే ప్రతి ఫైల్‌ను చూడకుండానే క్లియర్ చేస్తారని టాక్ ఉన్నది. సదరు అధికారి మాత్రం సీఎం ఇచ్చిన ఫ్రీడమ్‌ను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలున్నాయి. బోర్డుల విలీనం విషయంలో ఆ ఆఫీసర్ కాలయాపన చేయడం తప్పా, విలీనానికి ముందు తలెత్తే సాంకేతిక, న్యాయపరమైన అంశాలపై సీఎంకు వివరించే ప్రయత్నం చేయలేదని ఫిర్యాదులు ఉన్నాయి. 'బోర్డుల విలీనం విషయంలో ఆ ఆఫీసర్ కీలకం. కాని ఏనాడూ అందుకు కావాల్సిన కసరత్తు చేయలేదు. సీఎం చెప్పినప్పుడు సరేనంటూ సమాధానం ఇచ్చిన అధికారి ప్రస్తుతం అకడమిక్ ఇయర్ (2026--27)లో సాధ్యం కాదనే విషయం చివరి వరకు చెప్పకుండా నిర్లక్ష్యం వహించారు. దీనితో ప్రభుత్వం పరువుపోయే పరిస్థితి ఏర్పడింది' అని ప్రభుత్వంలోని ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి వివరించారు.

వారం పాటు గందరగోళం

ముందుగా ప్రకటించిన ఇంటర్ అడ్మిషన్ల షెడ్యూల్‌ను తాత్కాలికంగా వాయిదా వేశారు. దీంతో ఎస్ఎస్‌సీ, ఇంటర్ బోర్డులను విలీనం చేస్తారని ప్రచారం జరిగింది. ఇంత తొందరగా విలీనం ఎలా చేస్తారని ప్రశ్నలు వ్యక్తం అయ్యాయి. పూర్తిస్థాయి కసరత్తు చేసిన తరువాతనే షెడ్యూల్‌ను వాయిదా వేశారేమోనని అందరూ అనుకున్నారు. కానీ రోజులు గడుస్తున్నా సదరు అధికారి నుంచి ఎలాంటి రెస్పాండ్ లేకపోవడంతో సీఎం రేవంత్ నేరుగా జోక్యం చేసుకుని రివ్యూ నిర్వహించారు. ఇప్పటికప్పుడు విలీనం సాధ్యం కాదని సదరు ఆఫీసర్ నుంచి వచ్చిన సమాధానంపై సీఎం సీరియస్ గా 'ఇంతకాలం ఏం చేశారు? ఇదే విషయాన్ని గతంలో ఎందుకు చెప్పలేదు? షెడ్యూల్ వాయిదా వేశాక ఇప్పుడు చెప్తారా?' అని నిలదీసినట్లు తెలిసింది. అనంతరం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ అడ్మిషన్లు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేయాల్సి వచ్చింది.

అన్ని విషయాల్లో జోక్యం

సీఎం వద్ద జరిగే రివ్యూల్లో సదరు అధికారి తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు ఉన్నాయి. ప్రతి విషయంలో అతి జోక్యం చేసుకోవడం, ఇతర అధికారులు ఏదైనా చెప్పే ప్రయత్నం చేస్తుంటే అడ్డుతగలడం, సదరు ఆఫీసర్‌కు పరిపాటిగా మారిందని ఆరోపణలు ఉన్నాయి. విద్యాశాఖ పరిధిలోని ఇతర సంస్థలకు చెందిన సీనియర్ అధికారులను చులకనగా చూడటం సదరు ఆఫీసర్‌కు అలవాటుగా మారినట్లు విమర్శలు ఉన్నాయి. ఆమె వ్యవహారశైలి తీరుతో అటు ప్రభుత్వానికి, ఇటు ఎడుకేషన్ డిపార్ట్ మెంట్‌కు చెడ్డ పేరు వస్తుందని ప్రచారం జరుగుతున్నది.

## పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు
## అమరావతి అభివృద్ధికి ముందుకు రావాలి

మొదటి పేజీ తరువాయి



ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వైద్యులు కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నేర్చుకుంటూ తమ రంగంలో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు, యువతలో కనిపిస్తున్న ఉత్సాహాన్ని చూస్తుంటే తాను కలలు గన్న అమరావతి నిర్మాణం సాకారం అవుతోందని చంద్రబాబు అన్నారు. ఇటీవల శంఖుస్థాపన చేసిన యూనివర్సిటీ ద్వారా లక్ష వరకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని సీఎం వెల్లడించారు. 2027 నాటికి యూనివర్సిటీ భవనం పూర్తవుతుందని, ఆ భవనాన్ని తానే ప్రారంభిస్తానని పేర్కొన్నారు.

విశాఖపట్నంలో కూడా భారీ పెట్టుబడులు రాబోతున్నాయని సీఎం తెలిపారు. వచ్చే ఆగస్టు 15 కంటే ముందుగానే Google విశాఖపట్నంలో కార్యకలాపాలు ప్రారంభిస్తుందని చెప్పారు. అలాగే ArcelorMittal సంస్థ 2028 డిసెంబర్ నాటికి తన తొలి దశ పనులను విశాఖ వేదికగా పూర్తి చేస్తుందని వెల్లడించారు. కిమ్స్ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులను ప్రభుత్వం ఆటోపైలెట్ విధానంలో ఇస్తుందని, నిర్ణీత గడువులో నిర్మాణం పూర్తి చేయడం మాత్రం సంస్థ బాధ్యత అని స్పష్టం చేశారు. వైద్య రంగంలో డాక్టర్ల కంటే నర్సుల పాత్ర ఎంతో కీలకమని కూడా చంద్రబాబు వ్యాఖ్యానించారు.

హైదరాబాద్ కంటే మెరుగైన నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. నగరం ఎంత అభివృద్ధి చెందితే ప్రజల భవిష్యత్తు అంత బాగుంటుందని పేర్కొన్నారు. కృష్ణా నదిపై మరిన్ని ఫ్లైఓవర్లు నిర్మిస్తే అమరావతి అద్భుత నగరంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అమరావతి మాత్రమే కాకుండా విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధిపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. "రాళ్లసీమను రత్నాల సీమగా మారుస్తాం" అంటూ సీఎం చంద్రబాబు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను వెల్లడించారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

## నీటి ప్రాజెక్టులపై కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు



న్యూస్ డెస్క్, 13 మే ఇది కద నిజం: నీటి ప్రాజెక్టుల అంశాన్ని అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి వాటిని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆంధ్రప్రదేశ్ గోదావరి, కృష్ణా నదులపై ఒక్కో ప్రాజెక్టులకు మూడు విధానాలు అమలు చేస్తున్నారని అందులో ఒకటి విఫలమైతే మరొకటి ఆచరణలోకి తీసుకువస్తున్నారని గుర్తు చేశారు. ఏపీ చేస్తున్న ప్రత్యామ్నాయాలు సరే మనం ఎందుకు ఆ రకంగా చేయలేకపోతున్నామని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టుల కోసం లక్ష 80 వేల కోట్లు ఖర్చు చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక కూడా వేలాది కోట్లు నిధులు ఖర్చు చేస్తామంటున్నారు. కానీ ఇప్పటి వరకు గోదావరి, కృష్ణా నీళ్లలో పూర్తి వాటా వాడుకోలేకపోతున్నామన్నారు.

బీఆర్ఎస్‌లో మాదిరిగా చేయం:

మేము అధికారంలోకి వచ్చాక వాటర్ కమిషన్ ఏర్పాటు చేసి ఈ రెండు నది జలాలను సమర్థవంతంగా వినియోగించుకుంటామన్నారు. జూరాల నుంచి ఏపీకి నీళ్లు వెళ్లే వరకు చిన్న ఆనకట్టు కూడా లేదన్నారు. మేము అధికారంలోకి వచ్చాక వందేళ్లు మన్నిక కలిగి ఉండేలా గేట్లతో కూడిన చెక్ డ్యామ్ లు నిర్మిస్తామన్నారు. గతంలో బీఆర్ఎస్ మాదిరిగా కొట్టుకుపోయేలా చెక్ డ్యామ్ నిర్మించి రెండు ఫోటోలు తీసుకునేలా కాకుండా శాశ్వతంగా ఉండేలా చర్యలు చేపడతామన్నారు. నీటి విషయంలో మా అంతవారే లేరు అని చెప్పుకునే బీఆర్ఎస్ నుంచి ప్రధాన మంత్రి వస్తే ఒక్క ప్రశ్నకూడా ఎందుకు అడగలేదని నిలదీశారు. తెలంగాణ ఏర్పడిందే నీళ్ల కోస అన్నారు. బనకచర్ల విషయంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్?ను కలుస్తామన్నారు.

దేశమంతా పర్యటిస్తాం:

రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధన కోసం దేశవ్యాప్తంగా పర్యటిస్తామని కవిత చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించి పంపించిన బీసీ బిల్లులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు.

## మోడీ కేబినెట్ సంచలన నిర్ణయం..
## వరి మద్దతు ధర భారీగా పెంపు



న్యూస్ డెస్క్, 13 మే ఇది కద నిజం: ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ భేటీలో దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి తీపి కబురు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యంగా పంటల కనీస మద్దతు ధర పెంపు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం కీలక ప్రకటనలు చేసింది. రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా, ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరను ప్రభుత్వం సవరించింది. పంట పెట్టుబడి ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి కొత్త ధరలను నిర్ణయించారు. సాధారణ వరి రకానికి కనీస మద్దతు ధరను రూ.2,441 గా ఖరారు చేశారు. నాణ్యమైన వరి గ్రేడ్-ఏ రకానికి మద్దతు ధరను రూ.2,461 గా నిర్ణయించారు. జొన్నలు హైబ్రిడ్ క్వింటాల్‌కు మద్దతు ధర రూ.4,023, మల్దండి జొన్నలు రూ.4,073, సజ్జలు రూ.2,900, రాగులు రూ.5,025, మొక్కజొన్న రూ.2,410, కందులు రూ.8,450, పెసర్లు రూ.8,780, మినప క్వింటాలుకు మద్దతు ధర రూ.8,200గా నిర్ణయించారు. అదేవిధంగా రాబోయే ఖరీఫ్ పంటల మద్దతు కోసం ప్రభుత్వం ఏకంగా రూ.2.6 లక్షల కోట్లను కేటాయించింది.

నాగ్‌పూర్ విమానాశ్రయానికి మహర్దశ..

వ్యవసాయంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కేబినెట్ ప్రాధాన్యం ఇచ్చింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ ఇంటర్నేషనల్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల ఆ ప్రాంతంలో రవాణా, పారిశ్రామికాభివృద్ధి మరింత వేగవంతం కానుంది. పర్యావరణ హితమైన ఇంధన ఉత్పత్తి , విద్యుత్ రంగంలో స్వావలంబన కోసం 'కోల్ గ్యాసిఫికేషన్' పథకానికి కేంద్రం రూ.37,500 కోట్లను కేటాయించింది. దీంతో ఎల్ఎన్‌జీ దిగుమతి భారం మరింత తగ్గనుంది. సర్కేజీ - ధోలేరా మధ్య సెమి హై స్పీడ్ డబుల్ రైల్వేలైన్ నిర్మాణానికి రూ.20,065 కోట్ల కేటాయింపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చంద్రం గౌడ్ మాతృమూర్తి మృతి

## బీఆర్ఎస్ పార్టీ నాయకుల పరామర్శ

ఇది కద నిజం: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని 5వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం చంద్రం గౌడ్ మాతృమూర్తి ఆదివారం రోజున కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు సోమవారం వారి నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా శోకతప్త హృదయంతో ఉన్న చంద్రం గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శించిన వారిలో యాదగిరిగుట్ట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కరే వెంకటయ్య, పట్టణ జనరల్ సెక్రటరీ పాపట్ల నరహరి, పార్టీ సీనియర్ నాయకులు మటూరి బాలయ్య, నాయకులు యాకూబ్, మరియు భక్త కన్నప్ప తదితరులు ఉన్నారు. ఈ కష్టకాలంలో పార్టీ నాయకులు చంద్రం గౌడ్ కుటుంబానికి అండగా ఉంటారని వారు భరోసా ఇచ్చారు.



# పాడి రైతులకు రూ.10 కోట్ల ఆర్థిక సాయం

## చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఇది కద నిజం,ఆలేరు: గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మదర్ డెయిరీ పాల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (NDDB) ఒప్పందంలో భాగంగా మంజూరైన రూ.10 కోట్ల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పాడి రైతులకు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా ఉంటూ, పాడి పరిశ్రమను బలోపేతం చేసేందుకు మదర్ డెయిరీ, చీణడీ సహకారంతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ నిధులు పాల ఉత్పత్తి పెంపునకు, పశుసంవర్ధక అభివృద్ధికి మరియు రైతులకు ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన పాల ఉత్పత్తిని పెంచి ఆర్థికంగా ఎదగాలని, వారికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో పాడి రైతులు పాల్గొన్నారు.



# యాదాద్రిలో వైభవంగా లక్ష పుష్పార్చన

## సుగంధ భరితమైన నరసింహుని సన్నిధి

ఇది కద నిజం, యాదగిరిగుట్ట: ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో లక్ష పుష్పార్చన సేవ అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజామునే స్వామివారికి సుప్రభాత సేవ, విశేష ఆరాధనలు నిర్వహించిన అర్చకులు, అనంతరం ప్రధాన ఆలయ ముఖ మండపంలో ఈ పుష్పయాగాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ గులాబీలు, చామంతులు, మల్లెలు, కనకాంబరాలతో పాటు వివిధ రకాల అరుదైన పుష్పాలు మరియు తులసి దళాలను స్వామివారికి సమర్పించారు. ఈ వేడుకతో యాదగిరి కొండ సుగంధ పరిమళాలతో నిండిపోగా, రంగురంగుల పూల మధ్య కొలువుదీరిన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. రంగురంగుల పూల అలంకరణలో ధగధగమెరిసిపోతున్న నరసింహుడి దివ్యరూపం భక్తులకు కనువిందుగా నిలిచింది. ఏకాదశి కావడంతో ఆలయ పరిసరాలన్నీ భక్తజన సంద్రంగా మారాయి. అధికారులు మరియు అర్చక బృందం సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు చేశారు.





# మార్నింగ్ వాక్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





ఇది కద నిజం:యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని 9వ, 10వ, 12వ వార్డుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ నిర్వహించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తూ ఉదయం 6 గంటల నుంచే ఆయా వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు, పారిశుధ్యం, తాగునీటి వంటి సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ముందుగా డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేసి, అనంతరం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులతో పాటు గుత్తేదారులకు స్పష్టమైన సూచనలు చేశారు .ప్రజలకు నిత్యం అవసరమయ్యే మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు, ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధానానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, మార్నింగ్ వాక్ కార్యక్రమం ద్వారా ప్రతి వార్డులో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# బండి సంజయ్ కుమారుడిపై చర్యలు తీసుకోవాలి డీజీపీకి బీఆర్ఎస్ మహిళా నేతల ఫిర్యాదు



ఇది కద నిజం,హైదరాబాద్: బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథకు సంబంధించిన వివాదంపై బీఆర్ఎస్ మహిళా నేతలు డీజీపీ సీ.వీ. ఆనంద్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ జెడ్పీ ఛైర్మన్ తుల ఉమ, అడ్వకేట్ లలిత రెడ్డి తదితరులు డీజీపీని కలిసి నిందితులపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడిన గొంగిడి సునీత, కేసు నమోదై వారం గడిచినా పోలీసులు ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. నిందితుడిని రెండు గంటల్లో అప్పగించకపోతే ట్రేస్ అవుట్ చేసి అరెస్ట్ చేస్తామని డీజీపీ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

ఈ సందర్భంగా గొంగిడి సునీత మాట్లాడుతూ, బండి సంజయ్ తన కొడుకుపై మాట్లాడే వారి అంతు చూస్తామంటూ 'హిందూ ఏక్తా యాత్ర'లో బహిరంగంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంపై మండిపడ్డారు. బాధితురాలికి న్యాయం చేయాల్సిన పేట్ బషీర్‌బాగ్ పోలీసులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని, కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఏప్రిల్ 22 నుండి 26 మధ్య జరిగిన పరిణామాల నేపథ్యంలో బండి సంజయ్, సంగప్పలపై పోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. "గతంలో చిన్న విషయంపైనే గొంతు చించుకున్న మంత్రి సీతక్క, ఇప్పుడు ఒక ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఎందుకు నోరు విప్పడం లేదు?" అని ఆమె నిలదీశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు.

# భావుపేట-సీతంపేట మధ్య రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అధికారుల ఉమ్మడి తనిఖీ

ఇది కద నిజం,ఎల్కతుర్తి, మే 13: దక్షిణ మధ్య రైల్వే లైన్ విస్తరణ మరియు ఆధునీకరణలో భాగంగా ఎల్కతుర్తి మండలంలోని భావుపేట, సీతంపేట గ్రామాల మధ్య నూతనంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు అధికారులు శ్రీకారం చుట్టారు. హసన్‌పర్తి - ఉప్పల్ స్టేషన్ల మధ్య కి.మీ 352/8-10 వద్ద ఉన్న లెవల్ క్రాసింగ్ (రాజ.08) ప్రాంతంలో బుధవారం వివిధ శాఖల అధికారులు ఉమ్మడి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన అలైన్మెంట్ గురించి స్థానిక రైతులు, గ్రామ పెద్దలకు వివరించి, వారి సలహాలను స్వీకరించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశమని అధికారులు తెలిపారు.



ఈ కార్యక్రమంలో హన్మకొండ ఆర్డీఓ రమేష్ రాథోడ్, రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సమ్రాట్ రాయ్, భూ సేకరణ నిపుణులు పి. దేవరాజు, తహసీల్దార్ ఏవీఎన్ఎన్ ప్రసాద్ రావు, ఎంపీడీఓ రాజ్ పాల్గొన్నారు. వీరితో పాటు ఆర్అండ్‌బీ (=డదీ), పంచాయతీరాజ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, సీతంపేట పంచాయతీ కార్యదర్శి మరియు రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం గద్దగుండు తండా గ్రామ శివారులోని జాతీయ రహదారి-161పై బుధవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే పెద్దకోడప్గల్ గ్రామానికి చెందిన మారేపల్లి హన్మాండ్లు తన భార్య లక్ష్మితో వయసు 48 కలిసి బంధువుల వివాహానికి ఎల్లారెడ్డి మండలం కళ్యాణికి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా, గద్దగుండు తండా సమీపంలో అదుపుతప్పి ద్విచక్రవాహనం కిందపడింది. ఈ ఘటనలో లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా, హన్మాండ్లుకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు

మృతురాలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పిట్లం ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.



# నేడు ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



ఇది కద నిజం, పిట్లం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా:

పిట్లం మండలంలోని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మే 14, 2026 (గురువారం) ఉదయం 11 గంటలకు ఈ ఇంటర్వ్యూ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో నిర్ణీత సమయానికి హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారిని ఎంపిక చేసి రుణ సదుపాయం కల్పించనున్నట్లు ఎంపీడీఓ వెల్లడించారు.

# శ్రీ చైతన్య కళాశాల వేధింపులకు విద్యార్థిని బలి

**శ్రీ చైతన్య కళాశాల ముందు ఎజీూఖీ నేతలు రాము యాదవ్, నవీన్ గౌడ్ నిరసన**

**కళాశాల వద్ద పోలీసులకు, విద్యార్థి నేతలకు మధ్య తోపులాట**

**సెలవుల్లో అక్రమంగా సమ్మర్ క్లాసులు నిర్వహిస్తున్నారని ఆగ్రహం**

**బాధ్యులపై చర్యలు తీసుకొని, కాలేజీ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్**



ఇది కద నిజం,మాదాపూర్, మే 13:మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో ఉన్న శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం వేధింపులు తట్టుకోలేక సంధ్య రెడ్డి అనే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇంటర్ ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయన్న నెపంతో, సమ్మర్ క్లాసుల పేరుతో అధ్యాపకులు ఆమెను తోటి విద్యార్థుల ముందు పదేపదే అవమానించడమే ఈ విచారకర ఘటనకు కారణమని తెలుస్తోంది. ఈ ఘటనపై తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ (ఎజీూఖీ) రాష్ట్ర అధ్యక్షుడు రాము యాదవ్, వైస్ ప్రెసిడెంట్ నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థి నేతలు కళాశాల ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అడిగేందుకు వెళ్లిన తమపై యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థి నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం తోపులాట జరగడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ శ్రీ చైతన్య కళాశాల విద్యను వ్యాపారంగా మార్చి, ర్యాంకుల కోసం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతోంది అయన పేర్కొన్నారు. మార్కులు తక్కువ వచ్చాయని ఒక ఆడబిడ్డను మానసిక వేదనకు గురిచేసి ఆత్మహత్యకు ప్రేరేపించడం క్షమించరాని నేరం అని అన్నారు. అసలు నిబంధనలకు విరుద్ధంగా ఈ మండుటెండల్లో సమ్మర్ క్లాసులు నిర్వహించే అధికారం వీరికి ఎవరిచ్చారు? కేవలం స్టేట్ లెవల్ ర్యాంకుల ప్రచారం కోసం విద్యార్థులపై ఒత్తిడి పెంచి వారిని బలిపీఠం ఎక్కిస్తున్నారు. సంధ్య రెడ్డి మృతికి కారణమైన యాజమాన్యంపై మరియు సదరు అధ్యాపకులపై కఠిన చర్యలు తీసుకోవాలి. తక్షణమే ఈ కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని" ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థిని మృతికి బాధ్యులైన వారిని అరెస్ట్ చేసే వరకు తమ పోరాటం ఆపబోమని, రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలపై ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ఎజీూఖీ నేతలు హెచ్చరించారు.



# సినిమా న్యూస్

## మళ్లీ వచ్చిన IBOMMA

### కొత్త సినిమాలతో ఇంటర్నెట్‌లో ప్రత్యక్షం




కొద్ది నెలల క్రితం వరకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా IBOMMA చర్చనీయాంశంగా మారింది. ఈ యాప్ నిర్వహకుడు రవిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి అతనితోనే యాప్ ను తొలగించారు. నాటి నుంచి ఇంటర్నెట్ లో IBOMMA వెబ్ సైట్ కనిపించకుండా పోయింది. అయితే బెయిల్ పై జైలు నుంచి రవి విడుదలైన కొద్ది రోజులకే.. మరోసారి ఇంటర్నెట్ IBOMMA వెబ్ సైట్ ప్రత్యక్షమైంది. Bappam పేరుతో ఉన్న లింకుపై క్లిక్ చేసిన వెంటనే నేరుగా ఐ బొమ్మ ఓపెన్ అవుతుంది. అందులో 2026 సంవత్సరానికి సంబంధించిన అన్ని కొత్త సినిమాలు కనిపించడంతో అంతా ఆశ్చర్యానికి గురవుతున్నారు. దీంతో మరోసారి సినిమా నిర్మాతల్లో ఆందోళన మొదలైంది. గతంలో చిన్న, పెద్ద సినిమా అనే తేడా లేకుండా రిలీజైన 24 గంటల్లోపే ఈ సైట్ లో పైరసీ, HD ప్రింట్ లతో సినిమాలు రావడం నిర్మాతలను కలవరపెట్టిన విషయం తెలిసిందే.




## వివాదంలో నటుడు అలీ వారికి క్షమాపణలు

టాలీవుడ్ సీనియర్ నటుడు, కమెడియన్ అలీ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఓ సబ్బుకు సంబంధించిన యాడ్ లో హిందువుల మనోభావాలు దెబ్బతిశాడని తీవ్ర ఆరోపణలు వచ్చాయి. దీంతో హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. వివరాల్లోకి వెళితే.. ఇటీవల సోషల్ మీడియాలో ఫేమస్ అయిన ఘర్ సోఫ్ .. యాడ్ లో నటుడు అలీ పాల్గొన్నారు. అందులో సబ్బు కి లక్ష్మీ పూజ చేయడం కనిపించింది. బ్యాక్‌గ్రౌండ్‌లో లక్ష్మీదేవి మంత్రాలు వినిపించాయి. దీంతో హిందూ సంఘాలు తీవ్ర అభ్యంతరం చేస్తూ.. అలీని బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వివాదం ముదరడంతో క్షమాపణ చెప్పిన అలీ గతంలో చేసిన ఓ సినిమాలోని సన్నివేశం ఆధారంగా యాడ్ రూపొందించారని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.



## ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్

జూనియర్ ఎన్టీఆర్ వరుస సినిమాలతో దూసుకు వెళ్తున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్ హీరోగా మారిపోయిన జూనియర్ ఎన్టీఆర్, ప్రస్తుతం మూడు సినిమాలు లైన్ లో పెట్టారు. అయితే ఈ మూడు సినిమాల నుంచి ఒకే రోజున అప్డేట్స్ ఇచ్చేందుకు ఆయా చిత్ర బృందాలు సిద్ధమవుతున్నట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు మార్చి 20వ తేదీన అన్న సంగతి తెలిసిందే.

ఆ రోజున ప్రశాంత్ నీల్-ఎన్టీఆర్ కాంబినేషన్ లో వస్తున్న డ్రాగన్ మూవీ గ్లింప్స్ వదలనున్నారు. 19వ తేదీ అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఈ అప్డేట్ రానున్నట్లు టాక్. అటు గాడ్ ఆఫ్ వార్ సినిమాపై అనౌన్స్ మెంట్ రాబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను త్రివిక్రమ్ చేస్తున్నారు. అటు దేవర 2 సినిమాకు సంబంధించిన పోస్టర్ మే 2వ తేదీన రిలీజ్ చేసేందుకు కొరటాల శివ కూడా రెడీ అయినట్లు టాక్ నడుస్తోంది. అంటే ఒకే రోజున మూడు అప్డేట్లు రాబోతున్నాయన్నమాట. ఈ విషయం తెలిసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు.

## ‘జైలర్ 2’ ఇప్పట్లో రానట్టేనా?

రజనీకాంత్ - నెల్సన్ దిలీప్ కుమార్ కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ మూవీ ‘జైలర్ 2’. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను సెప్టెంబర్ 4వ తేదీకి వాయిదా వేసే ఆలోచనలో చిత్రబృందం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి మేకర్స్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ, ఫిల్మ్ నగర్లో ఈ చర్చ జోరుగా సాగుతోంది. ఎందుకంటే ఇప్పటి వరకు షూట్ చేసిన కొన్ని సీన్లు ఆశించిన స్థాయిలో రాలేదని చిత్రబృందం భావిస్తోందట. దీంతో ఎడిటింగ్ టేబుల్ వద్దే కొన్ని మార్పులు చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

దీనికి ఇంకా దాదాపు నెల రోజుల పాటు చిత్రీకరణ ఇంకా బ్యాలెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అంతే కాదు ఇతర నటీనటుల క్యామియో రోల్స్‌కు సంబంధించిన డేట్స్, స్క్రీన్‌ప్లే సర్దుబాట్ల వల్ల కొంత గందరగోళం ఏర్పడిందని, అందుకే ఇంత ఆలస్యం జరుగుతోందని ఇండస్ట్రీ టాక్. ఇక పార్ట్ వన్ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో, సీక్వెల్ విషయంలో ఎక్కడా తగ్గకూడదని నిర్మాతలు భావిస్తున్నారు. అందుకే నాణ్యత కోసం ఎంత సమయమైనా తీసుకోవాలని టీమ్ ఫిక్స్ అయ్యింది. ప్రస్తుతానికి అభిమానులు ఈ వార్త విని కొంత నిరాశ చెందుతున్నా, రజనీకాంత్‌ను మరోసారి పవర్‌ఫుల్ యాక్షన్ రోల్‌లో చూడటానికి మాత్రం సిద్ధంగా ఉన్నారు. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్‌పై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



## ‘మండాడి’ రిలీజ్ డేట్ ఫిక్స్




కోలీవుడ్ విలక్షణ నటుడు సూరి, టాలీవుడ్ వెర్సటైల్ హీరో సుహాస్ కలయికలో రాబోతున్న క్రేజీ మల్టీస్టారర్ ‘మండాడి’. మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం మత్స్యకారుల జీవితాల నేపథ్యంలో సాగే ఒక ఇంటెన్స్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. నటుడు సూరి ఇప్పటికే ‘విడుతలై’ వంటి చిత్రాలతో తన నటనా విశ్వరూపాన్ని చూపించగా, తెలుగులో విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకుంటున్న సుహాస్ ఈ చిత్రంలో ఒక కీలక పాత్ర పోషించడం విశేషం. వీరిద్దరి కలయిక సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ సినిమాలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సీనియర్ నటుడు సత్యరాజ్, రవీంద్ర విజయ్ వంటి హేమాహేమీలు ముఖ్య పాత్రల్లో కనిపించబోతున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు. ఎల్రెడ్ కుమార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పనులు చివరి దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను ఆగస్ట్ 13న థియేటర్లలోకి తీసుకురావాలని చిత్రబృందం ప్లాన్ చేస్తున్నట్లు టాక్.